ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 099 గురువారం 29-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం.. అనంతరం హుండీల లెక్కింపు..



సాయి..ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో బహుళ తదియ బుధవారం ఉదయం నిత్యాన్నికా కార్యక్ర మాలు రుద్రేశ్వరునికి రుద్రాభి షేకం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి తదనంతరం ఆలయ నాట్య మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ హనుమకొండ జిల్లా పరిశీలకులు నందనం కవిత పర్యవేక్షణలో వినాయక చవితి ఉత్సవాలు,దేవీ శరన్న వరాత్రి ఉత్సవములు సంబం ధించిన హుండీలను లెక్కించ డం జరిగినది. ప్రాచీనమైన ఈ దేవాలయంలో అనేకమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వర్తించడం లక్షలాదిమంది భక్తులు దేవాలయాన్ని సందర్శించి తమ మొక్కు బడులను చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఒక చుక్క జలం సమర్పిస్తేనే పరవశించే రుద్రేశ్వరుడు భక్తుల కోరికలు నెరవేరుస్తూ ఉన్న సందర్భంలో తరించిపోతున్న భక్తులు సమర్పించిన కానుకలు హుండీల ద్వారా 4,99,742 /- రూపాయలు,సేవా రుసుముల ద్వారా 8,87,500 /- రూపా యల ఆదాయం రావడం జరిగినది. మొత్తం ఆదాయం 13,87,240/- రూపాయలు ఆదాయంగా సమకూర్చడం జరిగినది. ఇట్టి ఆదాయంలో జాతీయ బ్యాంక్ అయిన సెంట్రల్ బ్యాంకులో జమ చేయడం జరిగినది. ఈ హుండీ లెక్కింపులో రాజరాజేశ్వర మహిళా సమైక్య సభ్యులు ఆలయనిర్వాహణ అధికారి డి.అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ సిబ్బంది నరిగె మధుకర్, లింగ బత్తిని రామకృష్ణ, హనుమ కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొని లెక్కింపు చేశారని ఆలయ కార్యనిర్వా హణ అధికారి పేర్కొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పి. శ్రీహాస్

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, ఏకాగ్రత, శరీర సమతుల్యతను మెరుగుపరుస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఇటీవల నిర్వహించిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోలర్ స్కేటింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ క్రీడలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, సమన్వయం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, వివిధ పోటీలకు ఎంపిక చేయడంతో పాటు అవసరమైన వసతులు, వనరులను కల్పిస్తున్నామని తెలిపారు.

ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన జోనల్ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పి. శ్రీహాస్ అండర్-15 విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించడంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విజేత



శ్రీహాస్‌ను పుష్పగుచ్ఛంతో అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శ్రీహాస్‌ను అభినందించారు.

ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలి : మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన పల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్,మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు కాకతీయ యూనివర్సిటీ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్స్ ను రాబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిపార్ట్మెంట్స్, లైబ్రరీ తిరుగు తూ,రిటైర్డ్ ప్రొఫెసర్ చింత కాయల దినేష్ కుమార్, టివిసిసి మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. కేతిరెడ్డి వాసుదేవ రెడ్డితో కలిసి విస్తృతంగా ప్రచారం,అవగాహన కల్పిం చారు.బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్రోల్మెంట్ సెంటర్ ను ప్రారంభించారు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులను కలిసి ఓటు నమోదుపై ఆరా తీశారు.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ లను కలిసి సాంఘిక బాధ్యతగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు బాధ్యతను తీసుకోవాలని వినోద్ కుమార్ సూచించారు. ప్రశ్నించే తత్వానికి, పోరాట పటిమకు నిలయం కాకతీయ విశ్వవిద్యాలయం. అట్లాంటి ఈ నేలపై ప్రశ్నించడం నేర్చుకున్న కాకతీయ కన్న బిడ్డలుగా నిరంతరం ప్రశ్నించే గుణాన్ని ప్రదర్శిస్తారు. అట్లాంటి ప్రశ్నించే హక్కును పొందాలంటే ఓటరు గా నమోదు కావాల్సిన గురుత ర బాధ్యతలను వినయ్ భాస్క ర్ గుర్తు చేశారు.యూనివర్సిటీ పరిశోధన ప్రాజెక్టులపై, బోధన శైలిపై ఆయన వీసీ, రిజిస్ట్రార్ లను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీతో తనకున్న అనుబంధాన్ని వారితో పంచు కున్నారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మేధావులను, విద్యావంతులను ఎంపిక చేసి పంపే గురుతర బాధ్యత కేవలం పట్టభద్రులకు మాత్రమే ఉంటుందని అట్లాంటి బాధ్యత కోసం తొలుత ఓటరుగా నమోదు చేసుకోవాలని హ్యూమానిటీస్ బిల్డింగ్, లైబ్రరీ, పరీక్ష నిర్వహణ విభాగాలు తిరుగుతూ ఫార్మ్ 18 అంద జేస్తూ వినయ్ భాస్కర్ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి కేయు అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, ఇంచార్జి డా. జెట్టి రాజేందర్, విద్యార్థి నాయకులు కత్తరపల్లి దామోదర్, కలకోటి సుమన్, లంక రాజగోపాల్, పిల్లల నాగరాజు, సంగాని సూర్యకిరణ్, కందికొండ తిరుపతి, పిన్నింటి విజయ్ కుమార్, కొనుకటి ప్రశాంత్, పస్తం అనిల్, ఎండి ఇస్మాయిల్, వీరస్వామి మరియు సీనియర్ నాయకులు డా బండి రజిని కుమార్, డా. బొల్లికొండ వీరేందర్, జోరిక రమేష్, పొలపల్లి రామ్మూర్తి, నల్లతీగల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్ కోసం కృషి చేద్దాం : కలెక్టర్ చిత్రా మిశ్రా



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

నషా ముక్త్ భారత్ కోసం అందరం కృషి చేద్దామని .. జీవితాలను చిన్నాభిన్నం చేసే పొగాకు, గుట్కా తదితర మత్తు పదార్థాల అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరం ఉండాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ, ఓయూ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్త్ భారత్, నషాముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్–2047 అవగాహన కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో వర్చువల్ గా వీక్షించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన వర్చువల్ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. వర్చువల్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబానికి, సమాజానికి నష్టం కలిగిస్తుందన్నారు. మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల (డ్రగ్స్) నియంత్రణకు పోలీస్, చైల్డ్ వెల్ఫేర్, విద్యా శాఖ, తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులు యువత చాక్లెట్లు, ఇతర తినుబండారాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా వాటి కవర్లు, ప్యాకెట్లపై ఉన్న అంశాలు చదవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం తో కలిగే దుష్పరిణామాలను తప్పనిసరిగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ సరదా కోసం మొదలై.. తరువాత అలవాటుగా మారి జీవితాలను అంధకారంలోకి తీసుకెళ్తుందన్నారు. విద్యార్థులు, యువత ప్రవర్తనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచించారు.

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో టోల్ ఫ్రీ నెంబర్ 14445పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కలెక్టర్.. వివిధ శాఖల అధికారులు, ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు, విద్యార్థులతో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ చైర్మన్ సంగేం లక్ష్మణరావు, మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో 'నషాముక్త్ భారత్' (మాదకద్రవ్య రహిత భారతదేశం) అవగాహన ర్యాలీ గీతా భవన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ , ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్వో రాజ్ గోపాల్ రావు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్సీసీ క్యాడెట్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ కార్యదర్శి ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి కనపర్తి మనోహర్ రావు, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి కుందారపు మహేశ్వర్ కోల అన్నారెడ్డి శ్రీహరి రెడ్డి రాగి శ్రీనివాస్ చిదుర సురేష్ రాజిరెడ్డి రాకేష్ పెద్ది విద్యాసాగర్ గోనే శ్రీనివాస్ ఎలగందుల మునీందర్ నరేందర్ టీజీవోల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి టీఎన్జీవోల రాష్ట్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్ గూడ ప్రభాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాలుగవ తరగతి ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నాయకులు గంగారపు రమేష్ గౌడ్ ఓంటేల ప్రసాద్ రెడ్డి మొహమ్మద్ అలీ శంషుద్దీన్ కయ్యం శ్రీనివాస్ గుండా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలి

బి.ఎస్.పి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గత 16 రోజుల నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు నిరాహార దీక్ష చేస్తున్నారని,దీక్ష శిబిరం వద్దకు విచ్చేసి, నిరాహార దీక్ష చేస్తున్న ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు సంఘీభావంగా దీక్షలో పాల్గొని, మద్దతు తెలిపిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో వివిధ కెడర్ లో సేవలందిస్తున్న 17వేల మంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వీరి డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈసీ మెంబర్ సెట్టి ప్రవళిక, మంచిర్యాల నియోజకవర్గం ఇంచార్జి



పెట్టం చంద్రశేఖర్, మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి దుర్గం గంగారాం, చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు వీణ మాతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, బాంసేఫ్ జిల్లా కన్వీనర్ సెట్టి శంకరయ్య, నాయకులు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా 31వ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతంగా సాగుతుంది.. ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు 31 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,డివిజన్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మామిండ్ల సురేష్ , అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అంకేశ్వర్ సురేందర్,నాగనమైన బాబు రావు, మంద సునీల్, వెనుకంటి రాకేష్ పిన్నింటి మధు కోరిగొప్పల సంజయ్ ఆరెళ్ళ అభిలాష్ పిండి హరీష్ వెల్దండి శంకర్ సంతోష్ మాచర్ల మరియు సీనియర్ నాయకులు బూత్ ఇన్చార్జులు కాంగ్రెస్ శ్రేణులు పాలుగొన్నారు.

2లో

కుగ్రామమైన విశ్వం.. మానవాళి చేతిలో జ్ఞానాస్త్రం!

కుగ్రామమైన విశ్వం.. మానవాళి చేతిలో జ్ఞానాస్త్రం!

అంతర్జాల అద్భుతం.. ఆధునిక మానవ వికాస పథం

అక్టోబర్ 29...అంతర్జాతీయ ఇంటర్నెట్ దినోత్సవం



మానవ నాగరికతా ప్రస్థానంలో నిప్పును కనుగొనడం, చక్రం ఆవిష్కరించడం ఎంతటి మౌలిక పరివర్తనకు కారణమయ్యాయో, ఆధునిక యుగంలో అంతర్జాలం ప్రవేశం అంతకంటే విస్తృతమైన బౌద్ధిక, జీవన విప్లవానికి బాటలు వేసింది. భూగోళాన్ని ఒక చిన్న కుగ్రామంగా కుదించి, దేశాల ఎల్లలను తుడిచివేసి, విజ్ఞాన సంపదను సర్వజనీనం చేసిన అద్భుత సాంకేతిక కామధేనువు అంతర్జాలం. సమాచారాన్ని కనురెప్పపాటు కాలంలో నలుదిక్కులా చేరవేస్తూ, మానవ సంబంధాలను, ఆర్థిక కార్యకలాపాలను సరికొత్త పుంతలు తొక్కిస్తున్న ఈ విజ్ఞాన సాధనం ప్రాధాన్యాన్ని మననం చేసుకునే చరిత్రాత్మక సందర్భమే ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే అంతర్జాతీయ ఇంటర్నెట్ దినోత్సవం. ఒకప్పుడు జ్ఞానసముపార్జన కేవలం గ్రంథాలయాల నాల్గు గోడలకే పరిమితమై ఉండేది. తాళపత్రాల నుంచి అక్షర బద్ధమైన పుస్తకాల దాకా, జ్ఞానం కొందరి సొత్తుగానే మిగిలిన రోజులు చరిత్రలో ఉన్నాయి. దూరతీరాల్లో ఉన్న ఆత్మీయులకు క్షేమసమాచారాలు చేరవేయడానికి ఉత్తరాలు రాసి, అవి గమ్యం చేరేవరకు, అటునుంచి ప్రత్యుత్తరం మోసుకువచ్చే తపాలా బంట్రోతు రాకకోసం కళ్ళలో వత్తులు వేసుకుని రోజుల తరబడి ఎదురుచూసిన తరం మనది. కానీ నేడు అరచేతిలో ఇమిడిపోయే చిన్న చరవాణి ద్వారా యావత్ ప్రపంచ విజ్ఞాన భాండాగారం సామాన్యుడి ముంగిట కొలువుదీరింది. ఏ మూలన ఉన్న పరిజ్ఞానాన్నయినా క్షణాల్లో ఒడిసిపట్టుకోవడం, వార్తలను వేడివేడిగా తెలుసుకోవడం, ఖండాంతరాల అవతల ఉన్నవారితో దృశ్యమాధ్యమంలో ముఖాముఖి సంభాషించడం, ఇంటివద్ద నుంచే విద్యాబోధన పొందడం, వాణిజ్య లావాదేవీలను చిటికెలో నిర్వహించడం అంతర్జాల మహిమవల్లనే సుసాధ్యమయ్యాయి.

మానవాళి దైనందిన జీవితంలో ఇంతటి మహోన్నత మార్పును తెచ్చిన అంతర్జాతీయ ఇంటర్నెట్ దినోత్సవానికి ఒక చిరస్మరణీయమైన చారిత్రక నేపథ్యం ఉంది. సరిగ్గా 1969 అక్టోబర్ 29న అమెరికా కాలమానం ప్రకారం రాత్రి 10 గంటల 30 నిమిషాల వేళ, సమాచార విప్లవానికి అంకురార్పణ జరిగింది. అమెరికా రక్షణ శాఖ ఆధ్వర్యంలోని అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ఏజెన్సీ నెట్‌వర్క్ (ఆర్పానెట్) సహకారంతో, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం (యుసిఎల్ఏ) లోని పరిశోధనా ప్రయోగశాల నుంచి దాదాపు 560 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టాన్‌ఫర్డ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని కంప్యూటర్‌కు సమాచారాన్ని ప్రసారం చేసే ప్రయోగం మొదలైంది. ప్రొఫెసర్ లియోనార్డ్ క్లీన్‌రాక్ పర్యవేక్షణలో, యువ పరిశోధకుడు చార్లీ క్లైన్ కంప్యూటర్ తెరపై 'ూూ+×చీ' అనే ఐదక్షరాల పదాన్ని పంపే ప్రయత్నం చేశారు. మొదటి కంప్యూటర్ నుంచి 'ూ' అక్షరం విజయవంతంగా చేరింది; ఆ తర్వాత 'ూ' అక్షరం కూడా గమ్యాన్ని తాకింది. అయితే సాంకేతిక అవరోధం వల్ల వ్యవస్థ ఉన్నట్టుండి నిలిచిపోవడంతో మూడో అక్షరం చేరలేదు. ఫలితంగా అవతలి చివరన చేరిన మొదటి సందేశం 'ూూ' మాత్రమే. తెలుగులో 'చూడు' అనే అర్థాన్ని స్ఫురింపజేసే ఆంగ్ల పదం 'ూశీ ఖఅఎ ఎవష్ట్రశీశ్రీఎ' అన్నట్లుగానే, ఆ తొలి ప్రసారం ఆధునిక సాంకేతిక మహావృక్షానికి నాంది పలికిన అద్భుత బీజమై నిలిచింది. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే లోపాన్ని సరిదిద్ది పూర్తి పదాన్ని చేరవేసినప్పటికీ, ఆ రెండు అక్షరాల నిశ్శబ్ద ప్రయాణమే నేటి మహా సమాచార సముద్రానికి జీవధార అయింది.

అంతర్జాల విస్తరణ అనేది రాత్రికి రాత్రే సంభవించిన మాయాజాలం కాదు; దశాబ్దాల పాటు అనేకమంది శాస్త్రవేత్తలు చేసిన మేధోమథన తపఃఫలం. 1960లలో మొదలైన పరిశోధనలు 1970లలో మరింత వ్యవస్థీకృతమై కంప్యూటర్ల అనుసంధాన సూత్రాలుగా మారాయి. 1983 జనవరి 1వ తేదీన ఆర్పానెట్ అధికారికంగా 'ట్రాన్స్‌మిషన్ కంట్రోల్ ప్రోటోకాల్/ఇంటర్నెట్ ప్రోటోకాల్' (టిసిపి/ఐపి) ప్రమాణాలను ఆమోదించి అమలు చేయడంతో ఆధునిక ఇంటర్నెట్ శాస్త్రీయంగా పురుడుపోసుకుంది. కంప్యూటర్ల నెట్‌వర్క్ ఒక ఎత్తు అయితే, సామాన్యుడికి దాన్ని ఉపయోగపడేలా చేయడం మరో మైలురాయి. 1989లో స్విట్జర్లాండ్‌లోని 'సెర్న్' పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న బ్రిటిష్ శాస్త్రవేత్త సర్ టిమ్ బెర్నర్స్-లీ 'వరల్డ్ వైడ్ వెబ్' (ఔఔఔ) అనే భావనను ఆవిష్కరించి, హైపర్‌టెక్స్ట్ వ్యవస్థ ద్వారా ప్రపంచ సమాచారాన్ని అనుసంధానించే మార్గాన్ని సుగమం చేశారు. 1991 ఆగస్టులో ఈ వెబ్ వ్యవస్థను విశ్వజనీనంగా ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడంతో సమాచార వ్యాప్తిలో అడ్డంకులు పటాపంచలయ్యాయి. చాలామంది ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్ రెండూ ఒకటేనని భావిస్తుంటారు; కానీ సాంకేతికంగా ఇంటర్నెట్ అనేది ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్లు, సర్వర్లను కలిపే ఒక విశాలమైన భౌతిక రోడ్డు వ్యవస్థ లాంటిదైతే, వరల్డ్ వైడ్ వెబ్ అనేది ఆ రోడ్డుపై సమాచారాన్ని మోసుకువెళ్లే ఒక వాహనం వంటి విశిష్ట సేవ మాత్రమే.

భారతదేశంలో అంతర్జాల ప్రస్థానం మరింత విశేషమైనది. 1986లో విద్య, పరిశోధనా సంస్థల కోసం 'ఎర్నెట్' ద్వారా మొదలైన ప్రయాణం, 1995 ఆగస్టు 15న విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (విఎస్ఎన్ఎల్) ద్వారా సామాన్య ప్రజలకు వాణిజ్యపరంగా అందుబాటులోకి వచ్చింది. ప్రారంభంలో డయల్-అప్ కనెక్షన్లు, తక్కువ వేగం, అధిక ధరలతో కొందరికే పరిమితమైన నెట్, కాలక్రమేణా ఆప్టికల్ ఫైబర్, బ్రాడ్‌బ్యాండ్, 4+ మరియు 5+ సాంకేతికతల విస్తరణతో దేశ నలుమూలలకూ విస్తరించింది. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్, జాతీయ టెలికాం గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా నేడు 550 కోట్లకు పైగా జనాభా అంతర్జాలాన్ని వినియోగిస్తుండగా, ఒక్క భారతదేశంలోనే సుమారు 90 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నారు. అందులోనూ సగానికి పైగా గ్రామీణ భారతం నుంచే ఉండటం ఒక గొప్ప సామాజిక విప్లవం. 'డిజిటల్ ఇండియా' సంకల్పం, యూపీఐ (ఖూ×) ద్వారా సాగుతున్న కోట్లాది రూపాయల నగదు రహిత డిజిటల్ లావాదేవీలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చివేశాయి. పల్లెల్లోని రైతు సైతం పంటల ధరలు, వాతావరణ సమాచారాన్ని చేతిలోని ఫోన్ ద్వారా తెలుసుకుంటున్నాడు; వీధి వ్యాపారి కూడా క్యూఆర్ కోడ్‌తో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ అనంత విస్తృతికి మూలం అంతర్జాలమే.

జ్ఞాన సముపార్జనలో అక్షయపాత్రగా నిలిచిన అంతర్జాలం అపార అవకాశాలను సృష్టిస్తున్న తరుణంలోనే, సమకాలీన సమాజం ముందు విస్మరించలేని తీవ్రమైన సవాళ్లను కూడా మోసుకొస్తోంది. 'అమృతము విషము కలసియే ఉద్భవించు' అన్నట్లు సాంకేతికత పెరిగేకొద్దీ సైబర్ నేరాలు, గుర్తింపు దొంగతనాలు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే అంశాలు నిత్యం ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల వేదికగా దావానలంలా వ్యాపిస్తున్న నకిలీ వార్తలు, అసత్య ప్రచారాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు అమాయకులను నిలువునా ముంచుతున్నాయి. మరోవైపు చిన్నారుల నుంచి పెద్దల దాకా ఇంటర్నెట్ వ్యసనానికి గురై మానసిక ఆందోళనలు, శారీరక రుగ్మతలను కొనితెచ్చుకుంటున్నారు. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్ వంటి అత్యాధునిక శక్తులు విస్తరిస్తున్న నేటి యుగంలో, సమాచార విశ్వసనీయతను కాపాడుకోవడం అత్యంత క్లిష్టమైన సమస్యగా మారింది. సైబర్ భద్రతను పటిష్టం చేసుకోవడం, డిజిటల్ అక్షరాస్యతతో పాటు విచక్షణా జ్ఞానాన్ని పెంపొందించుకోవడం నేటి సమాజానికి అత్యవసరం. సాంకేతికత అనేది ఒక సాధనం మాత్రమే; అది వరమా లేక శాపమా అన్నది మానవుడు దానిని ఎలా సద్వినియోగం చేసుకుంటాడన్న వివేకంపైనే ఆధారపడి ఉంటుంది. 1969లో మొదలైన ఆ రెండు అక్షరాల 'ూూ' ప్రస్థానం నేడు విశ్వవ్యాప్తమై విజ్ఞాన జ్యోతిని వెలిగిస్తోంది. వివేకవంతమైన ఆలోచన, సమతుల్యమైన వినియోగం, బాధ్యతాయుతమైన వైఖరితో ముందడుగు వేసినప్పుడే అంతర్జాలం మానవాళి అభ్యున్నతికి, విశ్వశాంతికి నిరంతర ఆశాకిరణంగా విలసిల్లుతుంది.

సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి

ఈ-వేస్ట్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో పెద్దపెల్లి జిల్లా మంథని మండలం లోని ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలోని పాడైన, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను పాఠశాలకు తీసుకొచ్చి ఉపాధ్యాయుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు మాట్లాడుతూ పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ బాక్సులో వాటిని వేయాలని, తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే సీసం, పాదరసం వంటి హానికర పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఇవి మానవ నాడీ వ్యవస్థ, మెదడు, మూత్ర పిండాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, తగిన పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, మమత, పద్మజ, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, ఒడ్నాల.సయేందర్, రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే పనుల అడ్డగింత.!:

భూములు ఇచ్చేదిలేదంటూ తేల్చిచెప్పిన చిరు వ్యాపారులు..



కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో అష్టతీర్థాల అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న సర్వే పనులు బుధవారం ఉద్రిక్తతకు దారితీశాయి. గోదావరి ప్రధాన ఘాట్ వద్ద నివాసముంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు సర్వేను అడ్డుకున్నారు. ఎండోమెంట్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే కోసం గోదావరి ఘాట్ వద్దకు అధికారులు చేరుకున్నారు. అయితే అక్కడే నివాసం ఉంటున్న చిరు వ్యాపారులు ఒక్కసారిగా అడ్డుకున్నారు. "మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా స్థలాల్లో సర్వే ఎవరు చేయమన్నారు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తమ భూములు, స్థలాలు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. వ్యాపారుల నిరసనతో చేసేది లేక సర్వేకు వచ్చిన అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. సర్వే చేయిస్తున్నది ఎవరు అని వ్యాపారులు నిలదీయగా, అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకోవడం గమనార్హం. దీంతో అష్టతీర్థాల అభివృద్ధి పనులపై స్పష్టత లేకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సూరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న సూరమ్మ అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని ఆధ్యాత్మిక ప్రదేశాన్ని సందర్శించారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం చింతల్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రారంభం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో ఈరోజు ప్రారంభమైంది. బీజేపీ జిల్లా నాయకులు ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రునిచే ఓటు నమోదు చేయించే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. నిరుద్యోగ, విద్యావంతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీకి మేధావులు, పట్టభద్రుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ, తూర్పు నియోజకవర్గ పరిధిలోని డివిజన్లోని ప్రతి బూత్ లో పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలోని పట్టభద్రులంతా బీజేపీకి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ విజయానికి శ్రేణులన్నీ సమన్వయంతో కృషి చేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల బిజెపి నాయకులు శామకూరి నవీన్, దుస్స శ్రీధర్, కందుకూరి విజయ్ కుమార్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిన్నింటి అనిల్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

ఇటీవల అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కల్లెడ పిఎసిఎస్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు ఇంటికి తిరిగి వచ్చి విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసు కున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయనను పర్వతగిరిలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా అనిల్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండా లని ఆకాంక్షించారు. అనిల్ రావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, మునుపటిలా ఉత్సాహంగా ఉండాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూ బ్, ఎల్డియం కోఆర్డినేటర్ కొందూరు వెంకటరెడ్డి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ కుమారస్వామి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు పోశాల వెంకన్న,వర్ధన్నపేట సొసైటీ చైర్మెన్ అబ్బిడి రాజిరెడ్డి,మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మెన్ నరకుడు వెంకటయ్య, పర్వతగిరి మండల మహిళ అధ్యక్షురాలు సువార్త, మాల మహానాడు జాతీయ ఉపాధ్య క్షుడు మన్నే బాబురావు, వడ్లకొండ గ్రామ శాఖ అధ్యక్షులు డెక్క అనిల్, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్ ప్రక్రియ

ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని : బిజెపి మండిపాటు



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, తీవ్రంగా మండిపడ్డారు. సర్ ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్ అంశంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తిపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. స్థానిక మంత్రి, వివేక్ వెంకటస్వామి ఆయన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ సోదరుడు ఎమ్మెల్యే జి.వినోద్, సర్ ప్రక్రియపై బీజేపీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారన్నారు. మందమర్రి చెన్నూరు నియోజకవర్గంలో కానీ పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గంలో కానీ ఒక్క ఓటు అయినా తొలగించినట్లు నిరూపించగలరా అని వారు సవాల్ విసిరారు. బీజేపీ సర్ పై నిజ నిజాలను ప్రజలకు తెలియజేసేందుకు బిజెపి కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ఎల్ నివా ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాగునీటి ఎద్దడి, డెవలప్‌మెంట్ లేక ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందని స్థానిక సమస్యలను పట్టించుకోకుండా ముగ్గురు నాయకులు సూట్లు వేసుకొని ఢిల్లీ వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదని వారు ఈ సందర్భంగా అన్నారు. సర్ ప్రక్రియపై విలేకరుల అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి మీడియా ఇన్ఛార్జి తుల ఆంజనేయులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ,అక్కల రమేష్, సీనియర్ నాయకులు, డివి దీక్షితులు, మల్యాల రాజమల్లు,జిల్లా కార్యదర్శి సంజీవరావు, సంతోష్, జిల్లా అధికార ప్రతినిధి బంగారి వేణు, యువ మోర్చా అధ్యక్షులు ఏతం శివ, మందమర్రి రూరల్ అధ్యక్షుడు గిరినాటి జనార్ధన్, పలువురు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల, ఎమ్మెల్యే నాయిని..

సాయి ప్రత్యక్ష సాక్షి.. హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి



రాష్ట్ర సమాచార,పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు డు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆయనను... మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వారు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

పండూ..నీ పేరెవరు పెట్టారూ!



'పండ్ల మహారాజు మామిడి గారొస్తున్నారహో' అంటూ దండోరా వేసే సమయం ఆసన్నమైంది. ఆ రాక కోసం దేశంలోని ప్రజలంతా వేయి కళ్లతో వేచి చూస్తుంటారు. మండుటెండల్లో పండు వెన్నెల్లా ఆనందాన్ని కలిగించే అనుభూతి కోసం ఎవరు మాత్రం ఎదురు చూడరు మరి! ఫలరాజు అంటే ఒక్కరేనా, యువరాజులు, సామంత రాజులు, జమీందార్లూ ఇలా ఓ పరివారమే మనల్ని పలకరిస్తుంది. అల్ఫాన్సో, దశ్‌హరి, చౌంసా, బంగినపల్లి ఇలా ఒక్కో రకానికీ ఒక్కో పేరూ, ప్రత్యేకతా! అసలు వాటికి ఆ పేర్లు ఎలా వచ్చాయి, ఎవరు పెట్టారు అన్న సంగతులు ఆద్యంతం ఆసక్తికరం!

మామిడి పండు ప్రపంచ ప్రసిద్ధి చెందిందే అయినా భారతదేశంలో మాత్రం దాని అభిమానులు చాలా ఎక్కువ. ఒక్క మన దగ్గరే దాదాపు 1500 రకాల మామిడి పండ్లు పండుతున్నాయి. మనం ఏటా 25 మిలియన్ మెట్రిక్ టన్నుల పండ్లను ఉత్పత్తి చేస్తున్నాం. ఇది ప్రపంచంలోనే అత్యధికం. భూమ్మీద పండుతున్న మామిడి పండ్లలో 45 శాతం వాటా భారత్‌దే. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ పండులో కొన్ని రకాలు మరింత ప్రాచుర్యం పొందాయి. వాటికి పేర్లు అవి పండే ప్రాంతాన్ని, పెంచిన వ్యక్తులను, వాటి రంగు రుచులను బట్టి వచ్చాయి. అందుకే ఒక్కో పేరూ ఒక్కో పండంత ప్రత్యేకం!

అల్ఫాన్సో.. ఓ పోర్చుగీస్ జనరల్!: భారతదేశంలో వ్యాపారం కోసం వచ్చిన విదేశీయుల్లో పోర్చుగీసు వాళ్లు ప్రప్రథములు. గోవా రాష్ట్రంలో వీరు ఎక్కువగా కాలనీలు నిర్మించుకుని నివసించారు. ఆ సమయంలోనే భారత్‌లో మామిడి పండ్లు వాళ్లను అమితంగా ఆకట్టుకున్నాయి. దీంతో వారు అంటుకట్టే విధానంలో రకరకాల మామిడి పండ్లను పండించడాన్ని ప్రారంభించారు. ఐరోపాలో పండేందుకు వీలుగా వీటిలో మార్పులు చేర్పులు చేశారు. అలా సృష్టించిన వాటిలో ఒక రకమే అల్ఫాన్సో. మంచి సువాసన, రంగు, ముక్కలు తరగడానికి వీలుగా ఉండే గుజ్జు దీని ప్రత్యేకతలు. ఇక, భారత్‌తోపాటు ఇతర ఆసియా దేశాల్లో పోర్చుగీసు కాలనీలు ఏర్పడటంలో కీలక పాత్ర పోషించిన గవర్నర్ అల్ఫాన్సో అల్‌బుకర్క్ పేరు మీదుగా దీనికి అల్ఫాన్సో మామిడిగా నామకరణం చేశారు. భారత్‌తోపాటు వివిధ దేశాల్లో చాలామంది ఇష్టపడే అల్ఫాన్సో ఖరీదైన మామిడి రకాల వరుసలో ఉంటుంది.

తోతాపురి..చిలుక ముక్కు!: మామిడి పండ్లలో మనకు సుపరిచితమైన రకాల్లో తోతాపురి తప్పకుండా ఉంటుంది. ఎక్కడ మామిడి పండ్లు ఉన్నా అక్కడ తోతాపురి రకం కనిపించకుండా ఉండదు అనేంతగా మన దగ్గర ఆ రకం పండ్లు దొరుకుతాయి. అయితే ఎరుపు ఆకుపచ్చల కలయికగా ఉండే ఈ పండుకు ఆ పేరు దాని ఆకృతి వల్లే వచ్చింది. హిందీలో తోతా అంటే చిలుక. ఈ పండు అచ్చం చిలుక ముక్కులా చివర్లో వంకర తిరిగి ఉంటుంది కనుక ఈ పండుకు చిలుక ముక్కు లేదా చిలుక ముఖం పండు అని పిలుస్తారు. కన్నడనాట గినిమూతి (చిలుకమూతి) మామిడి కాయగా పిలుస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఇది ఎక్కువగా పండుతుంది. ఇక, కర్ణాటకలో విరివిగా పండే బాదామి రకం పండ్లకు కూడా దాని బాదం గింజ ఆకృతిని బట్టే ఆ పేరు వచ్చిందట.

సింధ్‌లో పండే సింధ్రీ!: సింధ్రీ రకం మామిడి పండుకు అది పండే ప్రాంతాన్ని బట్టి పేరు వచ్చింది. స్వతంత్రం రావడానికి ముందు మనదేశంలో భాగంగా ఉన్న సింధ్ ప్రాంతంలో ఈ పండు పండేదట. ప్రస్తుతం సింధ్ పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఉంది. ఒక రకమైన సువాసనతో, తీపిలోనే చిరు వగరు కలగలిపిన రుచితో ఉంటుందీ పండు. ఖరీదైన మామిడి పండ్లలో ఒక రకం ఇది. ఇక, దాదాపు ఇదే తరహా పేరుతో మన దగ్గర సింధూరి పండు పండుతుంది.



సిందూర వర్ణంలో ఉండే దీని గుజ్జును, చెక్కును బట్టి దీనికి సింధూరి అనే పేరును పెట్టారట. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బాగా పండుతుంది.

చౌంసా.. ఓ విజయం!: మొఘల్ రాజు హుమాయూన్‌కీ, షేర్‌షా సూరికీ మధ్య బిహార్‌లోని చౌంసా అనే ప్రాంతంలో 1539లో యుద్ధం జరిగింది. ఇందులో షేర్ షా హుమాయూన్‌ని ఓడించాడు. ఆ విజయానికి గుర్తుగా ఆ ప్రాంతంలో పండే తనకిష్టమైన అమిత తీపి రకం మామిడి పండుకి చౌంసా అని పేరు పెట్టాడట షేర్ షా. ఆ విధంగా ఓ విజయానికి గుర్తుగా ఈ పండుకి పేరు ఏర్పడిందన్నమాట. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికంగా పండే ఇవి దేశమంతా అందుబాటులో ఉంటాయి.

దశ్‌హరి.. ఓ ఊరి పేరు!: మనకు బాగా తెలిసిన దశ్‌హరి మామిడి పండు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించింది. లక్నో నగరం దగ్గరి దశ్‌హరి గ్రామంలో తొలుత ఈ పండు పండింది. ప్రత్యేక రుచి కలిగిన ఈ మామిడి పండును అంటుకట్టడం ద్వారా సృష్టించాడు ఆ ప్రాంతపు జమీందారు అబ్దుల్ హమీద్ ఖాన్ కాందహారీ. ఆయన



మంచి వ్యవసాయవేత్త. ఎన్నో రకాలైన చెట్లు హమీద్ వ్యవసాయ క్షేత్రంలో ఉండేవి. అందుకే లక్నో నవాబు ఉండే ప్యాలెస్‌లోని తోటల్లోనూ పెంచేవారట. రాజులు అమితంగా వీటిని ప్రేమించడంతో బాగా పేరొచ్చింది. అక్కడినుంచి ఇవి దేశం మొత్తం మీదా మామిడి రకాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. తొలిచెట్టు దశ్‌హరి నుంచే వచ్చింది కాబట్టి ఆ పండుకు దశ్‌హరి అనే పేరే స్థిరపడిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో బాగా ఫేమస్ అయిన బంగినపల్లి మామిడి పండు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లాలోని బనగానపల్లి అనే గ్రామానికి చెందిన రకం. ఆ ఊరి పేరు మీదుగానే దానికా పేరు వచ్చిందన్నమాట!

లంగ్డా.. ఓ వ్యక్తి!: మామిడి పండ్లలో పాలలాంటి వాసనతో ఉండే లంగ్డా రకం కూడా చాలామందికి ఇష్టం. హిందీలో కుంటివాడు అని అర్థం వచ్చే ఈ చిత్రమైన పేరు వెనుక ఒక కథ ఉంది. 250-300 సంవత్సరాల క్రితం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో ఒక రైతు తోటలో మొట్టమొదట ఈ చెట్టు ఉండేదట. ఎంతో జాగ్రత్తగా తన మామిడి తోటను చూసుకునే వాడట ఆ రైతు. అందులో కాసిన వాటిలో, ఈ రకం ప్రత్యేకంగా ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. ఇక, ఆయన ఏదో సమస్య వల్ల కుంటుతూ నడిచేవాడట. దీంతో ఆ రైతు తోటలోవి అని చెప్పడానికి లంగ్డా ఆమ్ అని చెప్పేవారట. ఆ తర్వాత ఈ చెట్టు బిహార్‌తోపాటు తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాలకు పరిచయమైంది.

కాఫీని రోజూ అతిగా సేవిస్తున్నారా..?

మోతాదుకు మించితే ఏం జరుగుతుంది..? ఎన్ని కప్పుల కాఫీ తాగాలి..?



రోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే చాలా మంది కాఫీని సేవిస్తుంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత నుంచి మొదలుకొని రోజంతా నాలుగైదు కప్పుల కాఫీ తాగనిదే చాలా మందికి తృప్తిగా అనిపించదు. అయితే కాఫీని తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ కాఫీని మరీ మోతాదుకు మించి తాగకూడదు. కాఫీని అతిగా సేవించడం వల్ల మన ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కాఫీ సేవిస్తే టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కానీ మోతాదుకు మించి కాఫీని తాగడం వల్ల అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాఫీ మన నాడీ మండల వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపిస్తుంది. దీంతో ఆందోళన, కంగారు, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి.

గుండె ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం..: కాఫీని మోతాదుకు మించి సేవిస్తే అది నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుంది. రాత్రి పూట త్వరగా నిద్ర పట్టదు. నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. మన శరీరంలో కెఫీన్ మోతాదు అధికమైతే గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. కాఫీ మోతాదుకు మించితే జీర్ణాశయంలో యాసిడ్ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో గుండెల్లో మంట,పొట్టలో అసౌకర్యంవంటిసమస్యలు ఏర్పడుతాయి. అలాగే కాఫీ సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. ఇది సున్నితమైన జీర్ణాశయం ఉన్నవారిలో విరేచనాలను కలగజేస్తుంది. కాఫీలో ఉండె కెఫీన్ మన శరీరంలో అధికంగా చేరితే బీపీ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలంలో హైబీపీ సమస్యకుదారి తీస్తుంది.దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతిని హార్ట్ ఎటాక్ కూడావచ్చే ప్రమాదంఉంటుంది.

డీహైడ్రేషన్‌కు అవకాశం..: కాఫీ డైయురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో శరీరంని నీరు త్వరగా బయటకు పోతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడతారు. కనుక కాఫీని అధికంగా తాగకూడదు. కాఫీ తాగడం వల్ల మూడ్ మారుతుంది. ఉత్తేజంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. అయితే కేవలం ఒక కప్పు కాఫీ తాగితేనే ఈ ప్రయోజనాలు కలుగుతాయి. మోతాదుకు మించి కాఫీ సేవిస్తే దీనికి శరీరం రివర్స్‌లో పనిచేస్తుంది. అంటే శక్తి మొత్తం కోల్పోయినట్లు అవుతారు. నీరసం, అలసట వస్తాయి. ఏ పనిచేయలేకపోతారు. కనుక కాఫీని అధికంగా తాగుతున్న వారు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. కాఫీని మోతాదులో సేవిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవ చ్చు. కానీ అధికంగా సేవిస్తే మాత్రం తలనొప్పి ఎక్కువవుతుంది.

ఎంత మోతాదులో..?: కాఫీని రోజూ ఎంత మోతాదులో సేవించాలి.. అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. కాఫీ రోజుకు 2 కప్పులకు మించకూడదు. ఒక కప్పు కాఫీ తాగితే మనకు సుమారుగా 200 మిల్లీగ్రాముల మేర కెఫీన్ లభిస్తుంది. నిపుణులు చెబుతున్న ప్రకారం మనకు రోజుకు 400 మిల్లీగ్రాముల మేర కెఫీన్ సరిపోతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కాఫీని సేవిస్తే చాలు. అంతకు మించితే అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

మెడ నల్లగా మారుతుందా?



వేసవిలో బయట పనులు చేసేవారి మెడ నల్లగా మారిపోతుంటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మెడను సరిగ్గా శుభ్రం చేయకపోవడం వల్ల, శరీరంలో ఐరన్ తగ్గడం వల్ల మెడ నల్లగా మారుతుంది. స్థూలకాయం పెరగడం, ఇన్సులిన్ రెసిస్టెన్స్, జన్యుపరమైన కారణాలు, పీసీఓడీ సమస్య, పెర్ఫ్యూమ్ ఎక్కువగా వాడడం వల్ల అలర్జీలు, డయాబెటిస్, హైపో థైరాయిడిజం వల్ల కూడా మెడ నల్లబడుతూ ఉంటుంది. వేసవిలో వచ్చే ఈ సమస్యను ఇలా నివారించుకోవచ్చు. వేసవిలో మెడ నలుపును పోగొట్టుకోవాలంటే మెడపై స్క్రార్ఫ్‌తో కప్పుకోవాలి. ఒక గిన్నెలో టూత్‌పేస్ట్ తీసుకొని దానికి కొన్ని చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని మెడలోని నల్లటి భాగంలో బాగా రాయాలి. 10 నిమిషాల పాటు అప్లై చేసుకుని, ఆపై శుభ్రమైన నీటితో మెడను కడగాలి. వారానికి రెండు సార్లు ఇలా అప్లై చేయడం వల్ల మెడ ముదురు రంగు పోతుంది. ఒక చెంచా శనగపిండిని తీసుకుని, దానికి చిటికెడు పసుపు వేసి, ఒక చెంచా పెరుగు వేసి బాగా కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మెడపై అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. 20 నిమిషాల తర్వాత, టవల్ లేదా మెత్తటి వస్త్రంతో మెడను శుభ్రంగా తుడవాలి. ఈ పేస్ట్‌ని వారానికి రెండు సార్లు అప్లై చేయడం వల్ల చర్మం రంగు మెరుగవుతుంది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన కలబంద జెల్‌ను మెడకు పట్టించి కొంతసేపు మసాజ్ చేయాలి. ఈ జెల్‌ను రాత్రి పూట రాసుకుంటే మంచిది. రాత్రంతా మెడపై జెల్ వదిలి ఉదయం కడగాలి.

రోజూ కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే

కలిగే అద్భుతమైన ప్రయోజనాలు

ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగుతున్న చాలా మంది పోషకాలు కలిగే ఉండే ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది మిల్లెట్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. మిల్లెట్లను తినడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు, ప్రకృతి వైద్య నిపుణులు చెబుతుండడంతో మిల్లెట్లకు డిమాండ్ బాగానే పెరిగింది. మిల్లెట్లతో చేసిన అనేక ఆహారాలు, తినుబండారు, బిస్కెట్లు వంటివి కూడా మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే మిల్లెట్లలో వేటికవే అనేక ప్రత్యేకతలను కలిగి ఉన్నా చాలా మంది తింటున్న వాటిలో కొర్రలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. మన పూర్వీకులు కొర్రలను అధికంగా తినేవారు. కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అనేక పోషకాలు..:కొర్రలలో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఉండే కార్బొహైడ్రేట్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కొర్రలలో ఉండే ప్రోటీన్లు కండరాలకు శక్తిని అందించి కండరాలు నిర్మాణం అయ్యేలా చూస్తాయి. కొర్రల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కొర్రలలో నియాసిన్, థయామిన్, రైబోఫ్లేవిన్ అనే పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఐరన్, మెగ్నిషియం,



ఫాస్ఫరస్, పొటాషియం, క్యాల్షియం, జింక్, మాంగనీస్ వంటి మినరల్స్ కూడా కొర్రల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరంలో జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు దోహదం చేస్తాయి.

డయాబెటిస్, గుండె జబ్బులకు..: కొర్రల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల కొర్రలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్)ను పెంచుతుంది. దీంతో బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. కొర్రలలో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

ఎముకల దృఢత్వానికి..: కొర్రలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. మలబద్దకం ఉన్నవారు రాత్రి పూట కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, టానిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. కొర్రలలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మారుస్తుంది. ఎముకలు విరిగి ఉన్నవారు కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే ఎముకలు త్వరగా అతుక్కునేలా చేయవచ్చు. ఇలా కొర్రలను తింటే అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

తాటి ముంజెల్లో మేటి పోషకాలు



ఎటువంటి రసాయనాలు లేకుండా సహజసిద్ధంగా తియ్యని రుచిని ఇచ్చే తాటిముంజెల్లో ఆరోగ్యపోషకాలు ఎక్కువగా ఉంటాయి. తాటి ముంజెల్లో విటమిన్ బి-7, విటమిన్-కె, కరిగే ఫైబర్, పొటాషియం, కాల్షియం, విటమిన్-ఎ, విటమిన్-సి, విటమిన్-డి, జింక్, ఐరన్, పోషకాలు ఉంటాయి.నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా వుంటుంది. శరీర ఉష్ణోగ్రతను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా చేస్తాయి.వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. రక్తపోటు, గుండె ఆరోగ్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలోని హానికరమైన వ్యర్థాలను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వేసవిలో క్రమం తప్పకుండా తీసుకుంటే కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. తాటి ముంజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిలోని పోషకాలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. వేసవిలో ఎండ వల్ల వచ్చే వికారం, వాంతులు రాకుండా ఉంటాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అవకాశాలను బాగా తగ్గిస్తాయి. వేసవిలో వచ్చే చికున్ గున్యాను నివారిస్తాయి.్న శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. శరీరంలోని అధిక బరువును తగ్గించడంలో ఎంతగానో సహకరిస్తాయి.

శ్రీపాద చౌక్‌లో బస్సులు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్

మంథని రూరల్ పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ఒకే చోట రెండు చౌరస్తాలు లో మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహం ముందు తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆరు వాడలు అంబేద్కర్ నగర్ మేదర్ బస్తి ఆటోనగర్, కట్ట పైన ఉన్న మార్కెట్, మరియు పాత బస్టాండ్, మర్రివాడ మసీదు వాడ ముస్లిం గౌడ్స్ వాడలు పాత మార్కెట్ సీతారామ రెడ్డి కాలనీ ఇన్ని వాడలకు సంబంధించిన పబ్లిక్ ప్రయాణికులు రాత్రి పగలు పిల్లలు వృద్ధులు ముఠా ముల్లెలు లగేజ్ తో పబ్లిక్ బస్సులు దిగే చౌరస్తాలో ఒకప్పుడు ఆర్టీసీ బస్సులు ఆపేది ఈ మధ్యకాలంలో ఆపటం లేదు రాత్రి పగలు బస్సులు ఆపకపోవడంతో ఈ ప్రాంతంలో దిగే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సంబంధించిన అధికారులు ప్రయాణికుల బాధలు అర్థం చేసుకొని శ్రీపాద చౌక్ లో బస్సులు ఆపే వీలు కల్పించాలని ప్రజలు ప్రయాణికులు సంబంధించిన అధికారులను వేడుకుంటున్నారు.

పట్టభద్రులంతా విధిగా తమ ఓటు హక్కు కోసం పేర్లు నమోదు చేసుకోవాలి..

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత డివిజన్ ఇంచార్జ్ పులి రజనీకాంత్





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పట్టభద్రులంతా విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,7 వ డివిజన్ ఇంచార్జి పులి రజనీ కాంత్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేసిన ఆదేశాల మేరకు, బుధవారం 7వ డివిజన్ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులి రజనీకాంత్ నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. పట్టభద్రులను కలిసి వారికి దరఖాస్తులు అందజే శారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కలిసి కృషి చేయడం జరుగు తున్న దని,ఈ సందర్భంగా పులి రజినీకాంత్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తధ్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుళ్ల రవి నియామకం..

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియ మితులైన వర్ధన్నపేట మండ లం కొత్తపల్లి గ్రామానికి చెందిన తుళ్ల రవికి వర్ధన్నపేట నియో జకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగ రాజు నియామక ఉత్తర్వుల ప్రతిని హన్మకొండ సుబేదారి లోని క్యాంపు కార్యాలయంలో అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ డిపార్ట్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

నూతన బాధ్యతల్లో తుళ్ల రవి విజయవంతంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ డిపార్ట్మెంట్ విస్తరణకు తుళ్ల రవి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, అంకితభావంతో పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు



వెంకన్న గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు మాజీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్య క్షులు పోశాల మధుకర్ గౌడ్, ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ ఉపేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి,సర్పంచ్ ఫోరం ఉ పాధ్యక్షులు దుబ్బ అంజన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామర ప్రశాంత్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య ,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కావాలనే తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ కుట్ర...

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహాదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్‌లో పుష్కలంగా నీళ్లు ఉ న్నా కావాలనే తెలంగాణాను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన, "తెలంగాణ ప్రజల బాధలు తీర్చి, గోదావరి తల్లి కన్నీటి గోసను తీర్చాలంటే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని ప్రజలు అంటున్న మాటలను కేసీఆర్‌ను కలిసి వివరించాలని ఉద్దేశంతో బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో చేపట్టిన 400 కిలో మీటర్ల మహా సైకిల్ యాత్రను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ వద్ద పుష్కలంగా నీళ్లను చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు కళ్లు తెరువాలని హితవు పలికారు. ఎనిమిది మంది యువకులు సైకిల్ యాత్రతో మేడిగడ్డ వద్ద నీళ్లు ఉ న్నాయని, నీళ్లను ఎత్తిపోసి రైతులను, ప్రజలను కాపాడాలని పెద్ద నిర్ణయం తీసుకున్నారని, ఈ యాత్ర దిగ్విజయం కావాలని, వారి యాత్ర ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్తు తెరుస్తుందని బావిస్తున్నట్లు చెప్పారు. ఆనాడు బ్రహ్మంగారు కాలజ్ఞానం చెప్పారని, కానీ పదేండ్ల కాలంలో ప్రపంచంలో కరువు వచ్చినా తెలంగాణ రాష్ట్రానికి కరువు చాయలు రాకుండా కాపాడేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన గొప్ప కాలజ్ఞాని కేసీఆర్ అని గుర్తు చేశారు.

ఈనాడు గోదావరినది నీళ్లు వృదాగా పోతుంటే చంద్రబాబు కుప్పానికి తీసుకుపోతున్నాడని, కానీ గోదావరి నది ఒడ్డున ఉన్న గ్రామాలకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కనబడ్డవద్దని ఆలోచనలు చేస్తున్నారని, కానీ



ప్రజల గుండెల్లో నుంచి ఏనాడు కేసీఆర్‌ను తీయలేరనే విషయాన్ని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలు అబద్దాలు చెప్పి గద్దెనెక్కిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడాలని స్థానిక ఎమ్మెల్యే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏనాడు ఆలోచన చేయకపోవడం సిగ్గు చేటు, అవమానమని ఆయన ఎద్దేవా చేశారు. మన నియోజకవర్గంలో ఇంత పెద్ద బరాజ్ 150కిలో మీటర్ల విస్తర్ణంలో నీళ్లు నిలిచి ఉంటాయని, అంతకన్న ఎక్కువ సంతోషం దేనికన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి నీచపు ఆలోచనలు మానుకోవాలని, ఈనాడు ఎల్‌నినోవచ్చిందని మూడేళ్లుగా గుర్తుకు రాని తమ్మిడిశెట్టిని తెరమీదకు తెచ్చి కంటితుడుపు చర్యలు చేపడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు కళ్లు తెరిచి వృధాగాపోతున్న నీటిని ఎత్తి రైతులు, ప్రజలకు అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ మైనారిటీ గురుకుల విభాగం రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్..

ప్రత్యక్షసాక్షి, సుల్తానాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) టి జి ఎం ఆర్ ఎస్ మైనారిటీ గురుకుల విభాగం రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయునికి కీలక బాధ్యతలు లభించాయి.హైదరాబాద్‌లోని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన ఇతర రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ ఓల్లాల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన డాక్టర్ శ్రీనివాస్ కు పలువురు రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీఎంఆర్ఈఎస్ లో పనిచేస్తున్న రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఉపాధ్యాయులు,ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, ప్రతి ఉద్యోగికి సంఘం అండుబాటులో ఉండేలా



చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే టీఎస్ యుటిఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, ఉపాధ్యాయుల సంక్షేమం, ఐక్యత, సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

సమతుల్యంగా ఎరువులు వాడాలి

సూరయ్యపల్లిలో "ఖేతీ బచావో అభియాన్"



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం సూరయ్య పల్లె గ్రామంలో "ఖేతీ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు నేల ఆరోగ్యం, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, పంటల వైవిధ్యం మరియు ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్రా మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని, పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం పెంపొందించడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రసాయన ఎరువుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలని, సాగు ఖర్చులను తగ్గించి రైతులకు మెరుగైన ఆదాయం అందించేందుకు పంటల వైవిధ్యాన్ని పాటించాలని సూచించారు.

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురయ్యే అవకాశమున్న సమస్యలను వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని, రబీ సీజన్‌లో ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంట నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహన కల్పించాలని ఉద్దేశంతో విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శనకు తీసుకెళ్లినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటా యన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శన కోసం తీసుకెళ్లడంజరిగిందన్నారు. రైళ్లరాకపోకలు,ప్రయాణికులకు అందించే సేవలు, రైల్వే సిబ్బంది నిర్వహించే విధుల పట్ల అవగాహన పెంచామని తెలిపారు. ఇటువంటి విద్యా పర్యటనల ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. నిత్యజీవితంలో ఉ పయోగపడే అంశాలపై అవగా అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా రైల్వే స్టేషన్ లోని వివిధ విభాగాలను పరిశీలిస్తూ, పలు విషయాలను తెలుసుకున్నారని విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమము ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామంలో మంథని పెట్రోల్ బంక్ వద్ద యాక్సిడెంట్ లో మరణించిన చింతల నవీన్ మరియు ఆగ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ తల్లి రాంబాయ్ ,ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి వెంట మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి.ప్రసాద్, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, వారి వారి కుటుంబ సభ్యులు మరియు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



పోలీస్ అమరవీరుల సంస్మరణ వేళ...

మెగా రక్తదాన శిబిరం : ఎస్పీ అశోక్ కుమార్

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయంతో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదానంతో ప్రాణరక్షణ: పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఏటా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని, మూడు నెలలకొకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని సూచించారు.

యువత స్పందన అభినందనీయం: పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమానికి యువత, పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల ఎస్పీ సంతోషం వ్యక్తం చేస్తూ దాతలకు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

నీరు, విద్యుత్ పొదుపు పాటించాలి: ఎల్‌నినో ప్రభావంతో ఉ



ష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ నీరు మరియు విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు యువత పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com